


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం | 13 | డిసెంబర్ | 2025 | పేజీలు: 08




"ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సమ్మక్క-సారలమ్మ జాతర జనవరి నెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతర కోసం శాశ్వత ప్రాతిపదికన విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కెఎస్ శ్రీనివాసరాజుతో కలిసి శుక్రవారం ఎస్ఎస్ తాడ్వాయి మండలం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను, రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను, జంపన్న వాగు వద్ద పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

## వందేళ్ళ విజన్‌గా

# మేడారం ప్రగతి

### భక్తులకు సకల సదుపాయాలు

**పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలు**

**జనవరిలో సమ్మక్క సారలమ్మ జాతర**

**శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలు**

**జాతర నాటికి పనులు పూర్తి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**వరంగల్, అక్షిత బ్యూరో :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సమ్మక్క-సారలమ్మ జాతర జనవరి నెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతర కోసం శాశ్వత ప్రాతిపదికన విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ..మిగతా 2లో

### బీసీ రిజర్వేషన్లకు

## కాంగ్రెస్ భరోసా

**ఈశ్వరచారి కుటుంబానికి ఆర్థిక చేయూత**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,**





**అక్షిత న్యూస్ / గాజులరామారం :** బిసి రిజర్వేషన్ల కోసం ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డ ఈశ్వరచారి కుటుంబాన్ని శుక్రవారం జగద్గిరిగుట్టలోని నివాసంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి పరామర్శించారు. కుటుంబ ..మిగతా 2లో



## ప్రజలకు చేరువలో ఉండాలి

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్**

**నూతన సర్పంచులను సత్కరించిన మంత్రి**

6

### ప్రణాళికబద్ధంగా

## పోలింగ్‌కు ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న మండలాల్లో పోలింగ్ సిబ్బందికి గందరగోళం లేకుండా పోలింగ్ సామాగ్రి పంపిణీకి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ..మిగతా 2లో

## పంచాయతీకి

# సర్వం సిద్ధం

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**6 మండలాల పరిధిలోని**

**160 జీపీలు, 1379 వార్డులలో**

**ఈనెల 14న రెండవ విడత ఎన్నికలకు పోలింగ్**

**23 గ్రామ పంచాయతీలు, 306 వార్డులలో ఏకగ్రీవం**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రెండవ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కామేపల్లి ఖమ్మం రూరల్ కూసుమంచి ముదిగొండ ..మిగతా 2లో

## పంచాయతీకి సర్వం సిద్ధం

**మొదటి పేజీ తరువాయి...**

నేలకొండపల్లి తిరుమలాయ పాలెం మండలాల పరిధిలో ఉన్న 183 గ్రామ పంచాయతీలు 1,686 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్లు స్వీకరించామని అన్నారు. ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాలేదని 23 గ్రామ పంచాయతీలు 306 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.మిగిలిన 160 గ్రామ పంచాయతీలకు మొత్తం 451 మంది, 1379 వార్డులకు మొత్తం 3352 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని అన్నారు. ఈ నెల 14న ఆదివారం రెండో విడత ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 2,023 బ్యాలెట్ బాక్సులు, 1,831 పోలింగ్ అధికారులు 2,346 మంది ఓపిఓ లను సిద్ధం చేశామని అన్నారు.రెండవ విడతలో 28 లొకేషన్స్ లో 304 క్రిటికల్ కేంద్రాలు ఉన్నాయని అక్కడ సిసి కెమేరాలు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.పటిష్ట బందోబస్తు చేపట్టామన్నారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 51 వేల 327 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నట్లు ఇందులో లక్షా 21 వేల 164 మంది పురుష, లక్షా 30 వేల 156 మంది మహిళా, 7 గురు ఇతర ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని అన్నారు.ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును స్వేచ్ఛగా న్యాయబద్ధంగా వినియోగించుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ భరోసా

**మొదటి పేజీ తరువాయి...**

సభ్యులను ఓదార్చిన నేతలు, ప్రభుత్వం తరపున ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల కోసం ఇంతటి దుర్ఘటన చోటుచేసుకోవడం బాధకరం అని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బీసీలకు సముచిత హక్కులు, రిజర్వేషన్లు రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ప్రజలు ధైర్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని, ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని సూచించారు. రిజర్వేషన్ల సాధన కోసం మరింత బలోపేత పోరాటం అవసరమని, మార్పు కోసం సమాజం ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి సంఘీభావం వ్యక్తం చేసి, అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. బీసీ కమిషన్ ఇప్పటికే రిజర్వేషన్ల అంశంపై సమగ్ర పరిశీలన చేపట్టిందని, త్వరలోనే శాసనసభకు నివేదిక అందజేస్తుందని చెప్పారు. ప్రజల్లో నమ్మకం నెలకొల్పడం ప్రభుత్వ బాధ్యత అని, సమాజంలో న్యాయం నెలకొనేలా కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## డాక్టర్ పరంగి రవి సేవలు స్ఫూర్తిదాయకం

**అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ పురస్కారం అందుకున్న యోగా మాస్టర్**

**యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి**

**కేంద్ర మంత్రి శ్రీహర్ష్ మల్హోత్రా**




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన యూనివర్సల్ యోగా మాస్టర్ డాక్టర్ పరంగి రవి సేవలు స్ఫూర్తిదాయకమని రహదారులు, భవనములు, జాతీయ రహదారుల శాఖ కేంద్ర మంత్రి శ్రీహర్ష్ మల్హోత్రా అభివర్ణించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న డాక్టర్ పరంగి రవిని అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆయన ఘనంగా సన్మానించారు. న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో యోగా మాస్టర్ డాక్టర్ పరంగి రవిని బెల్జియం, యూరోప్, భారత్ సహకారంతో ఆలంబన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్లోబల్ పీస్ హ్యూమానిటీ అవార్డ్ ను వారు ప్రదానం చేశారు. అనంతరం వరల్డ్ హ్యూమన్ రైట్స్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ పరంగి రవిని ఎంపిక చేశారు. వరల్డ్ హ్యూమన్ రైట్స్ నిర్వాహకులు యోగ్రాజ్ శర్మ , విజయ్ మాలిక్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ చంద్ర కాంత్ సంభాజీ పాండవ్, తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ళ విజన్‌గా మేడారం ప్రగతి

**మొదటి పేజీ తరువాయి...**





అన్నారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కెఎస్ శ్రీనివాసరాజుతో కలిసి శుక్రవారం ఎస్ఎస్ తాడ్వాయి మండలం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను, రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను, జంపన్న వాగు వద్ద పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి

పొంగులేటి మాట్లాడుతూ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను,



గుత్తేదారులను ఆదేశించారు.

తొలుత సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పూజులు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు మరో వందేళ్ల వరకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూసే విధంగా నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మేడారం దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ జాతరకు గిరిజనులు, గిరిజనేతరులు దాదాపు కోటి మందికి పైగా హాజరవుతారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని మేడారం ప్రాంగణాన్ని మహా అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. జాతర కోసం 50 కిలోమీటర్ల పరిధిలో భక్తుల కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ , ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పూజారులు, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా పోలింగ్‌కు ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి...**

ఆదేశించారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండో విడత మండలాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి ఈరోజు వనపర్తి, కొత్తకోట మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలతో సందర్శించారు. పోస్టల్ బాలట్ పోలింగ్ కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలు, సిబ్బంది విధుల నిర్వహణను, పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు. అదేవిధంగా వనపర్తి, కొత్తకోట మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాలతో పాటు, మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణల్లో శనివారం రెండో విడత ఎన్నికల పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పఔ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న వనపర్తి, కొత్తకోట, మదనాపూర్, ఆత్మకూరు, అమరచింత మండలాల్లో పోలింగ్ సిబ్బందికి గందరగోళం లేకుండా పోలింగ్ సామాగ్రి పంపిణీకి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బృందాలు, గ్రామ పంచాయతీల వివరాలతో రూట్ల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఒంటిగంట కల్లా ఇబ్బందికి సామాగ్రి




పంపిణీ ప్రక్రియతో పాటు, లంచ్ పూర్తి చేసి రూట్ల వారీగా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెండో విడతలో పోలింగ్ జరగనున్న ఐదు మండలాల్లో డిసెంబర్ 12వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ఎలాంటి ప్రచారం కానీ, ఓటర్ స్లిప్పుల పంపిణీ కానీ చేయడం జరగవద్దన్నారు. ఈ రెండు రోజుల్లో మద్యం, ధన ప్రభావం కనిపించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సిబ్బంది అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

వనపర్తి కొత్తకోట ఎంపీడీవో కార్యాలయాల్లో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల పోలింగ్ పూర్తిగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫారం 14 దరఖాస్తు చేసుకున్న వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సిబ్బంది సహకరించాలని సూచించారు. ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ, (వోటర్ ఐడీ) లేదా మరో గుర్తింపు కార్డు జిరాక్స్ తనిఖీ చేయాలన్నారు. ఓటు వేసిన వారిని ఓటర్ లిస్ట్‌లో నమోదు చేయాలని సూచించారు ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. సాయంత్రం ఐదున్నర గంటలకల్లా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ ముగించి సీల్ వేసేయాలని సూచించారు.పఔయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# లెక్కలు పక్కగా చూపించాలి

### ఎన్నికల ఖర్చుల నిబంధనలపై అభ్యర్థులకు అవగాహన

### ఎన్నికల ప్రవర్తన నియమాలు పాటించాలి..

### మండల ఎంపీడీవో చంద్రశేఖర్



**నారాయణఖేడ్ అక్షిత ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరు ఎన్నికల ఖర్చుల నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని మండల ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మానూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంల అభ్యర్థుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధానం, అభ్యర్థులు ఖర్చు చేయాల్సిన పరిమితులు, ఎన్నికల నియమావళి తదితర అంశాలను వివరించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 5000 కంటే తక్కువగా జనాభా ఉన్న గ్రామాలలో సర్పంచ్‌కు 1.50 వేల రూపాయలు వార్డు మెంబర్లకు 30వేల రూపాయలు లోపు ఖర్చు చేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి అభ్యర్థి తీసుకున్న ప్రత్యేక బ్యాంక్ అకౌంట్ నుంచి మాత్రమే లావాదేవీలు జరపాలన్నారు. అదేవిధంగా ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులతో పాటు ఓడిపోయిన అభ్యర్థులు సైతం ఫలితాలు వెలుబడిన రోజు నుంచి 45 రోజుల్లో ఎన్నికల ఖర్చుకు సంబంధించి పూర్తి వివరాలను సమర్పించాలని మండల ఎన్నికల స్పెషల్ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల స్పెషల్ అధికారి, ఎంపీడీవో చంద్రశేఖర్, తహశీల్దార్ విష్ణు సాగర్, ఎస్ఐ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పొత్తు ధర్మం ధిక్కరించిన "కాంగ్రెస్"

### స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఒప్పందాలను ఉల్లంఘించిందని సిపిఐ నాయకుల విమర్శలు

**భద్రాద్రికొత్తగూడెం , అక్షిత ప్రతినిధి.** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కుదిరిన పొత్తును ధిక్కరించి, తన నాయకులను అవమాన పరచడమే కాకుండా కమ్యూనిస్టు పార్టీ ఉనికిని తగ్గించే ప్రయత్నం చేస్తోందని సిపిఐ నాయకులు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన కీలక సమావేశంలో పార్టీ నాయకులు కాంగ్రెస్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో మాట్లాడిన సిపిఐ జిల్లా సమితి సభ్యులు, మండల,పట్టణ నాయకులు తెలిపారు. గత అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో కుదిరిన పొత్తు స్ఫూర్తితో స్థానిక సంస్థల్లో కూడా కలిసి పనిచేయాలని ఇరు పక్షాలు అంగీకరించుకున్నాయని చెప్పారు. అయితే పంచాయతీ వారీగా సీట్లు, వార్డుల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ పలుమార్లు వాగ్దానాలు తప్పించి సిపిఐను చులకన చేసిందని ఆరోపించారు. మణుగూరు మండలంలోని 14 పంచాయతీలలో సిపిఐ 7 పంచాయతీలను కోరగా, కాంగ్రెస్ రెండు మాత్రమే కేటాయించిందని, మిగిలిన పంచాయతీలలో కనీసం కొన్ని వార్డులు ఇవ్వమన్న ప్రతిపాదనల్ని కూడా అమలు చేయలేదని సిపిఐ నాయకులు వెల్లడించారు. సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులపై పరస్పర అంగీకారం కూడా చివరకు కాంగ్రెస్ పాటించలేదని వారు అన్నారు. గుట్టమల్లారం,ముత్యాలమ్మ

నగర్ పంచాయతీలలో నామినేషన్ల సమయంలో కూడా కాంగ్రెస్ నాయకులు అనవసర ఒత్తిళ్లు తీసుకొచ్చి విత్‌డ్రా చేసుకోవాల్సిన పరిస్థితులు కల్పించారన్నారు. సమితి సింగారంలో ఒప్పందం ప్రకారం నాలుగు వార్డులు సిపిఐకని చెప్పినా, చివరికి కాంగ్రెస్ అక్కడ పోటీకి దిగడంతో సిపిఐ అభ్యర్థులు నష్టపోయారని పేర్కొన్నారు.




**"మేం గెలిచిన చోట కూడా ఉపసర్పంచ్ హక్కు ఇవ్వలేదు": సిపిఐ**

సిపిఐ గెలిచిన రెండు పంచాయతీలలో కాంగ్రెస్ ఉపసర్పంచ్ పదవిని ఇవ్వకుండా, అధికార అహంకారంతో తమ పార్టీకి కేటాయించుకున్నారని కమ్యూనిస్టు నాయకులు మండిపడ్డారు. ఎమ్మెల్యే స్వయంగా కొన్ని వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించి ఫ్రెండ్లీ కాంటెస్ట్ పేరుతో సిపిఐ అవకాశాలను దెబ్బతీశారని తెలిపారు. మమ్మల్ని గెలిపించిన కార్యకర్తలను ఇప్పుడు అవమానిస్తున్నారు. గత ఎన్నికల్లో సిపిఐ కార్యకర్తలు నిద్రాహారం మాని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించగా, ఇప్పుడు వారి పట్ల అవమానకర వ్యాఖ్యలు చేస్తోందని సిపిఐ మండల నాయకులు ఆరోపించారు. కమ్యూనిస్టు పార్టీని కనుమరుగయ్యేలా చేయాలన్న ధోరణి కాంగ్రెస్ లోని కొందరు నాయకుల్లో కనిపిస్తోంది. ఇది అంగీకారయోగ్యం కాదు అని వారు హెచ్చరించారు.

**"ఇలాగే కొనసాగితే భారీ ఆందోళనలు చేస్తాం" హెచ్చరిక**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన అహంకార రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారని, ఇకపై పొత్తు ధర్మాన్ని నిర్లక్ష్యం చేస్తే సిపిఐ ఆధ్వర్యంలో భారీ ఉద్యమాలు చేపడతామని ప్రకటించారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు సిపిఐ జిల్లా సమితి సభ్యులు , సమితి సింగారం ఇన్‌ఛార్జ్ జంగం మోహన్‌రావు,మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు,పట్టణ కార్యదర్శి దుగ్గ్యాల సుధాకర్,గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు,రైతు సంఘం నాయకులు మంగి వీరయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయల భిక్షం,నాయకులు గడ్డ వెంకటేశ్వర్లు, తోట రమేష్, వేర్పుల నరేష్, వజ్జా వెంకటేశ్వర్లు, అదెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు..





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** మియాపూర్ డివిజన్ కు చెందిన మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి. ఎస్ ఆర్ కె ప్రసాద్ వారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , లీలా ప్రసాద్ మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి , శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, తన్నీరు శ్రీరామ్, స్టీఫెన్, హనుమంతు, రాము, విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, కేశవ్, జోష్ బాబు లు మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక జన్మ దిన శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించారు.

## నాకు నా ఊరూ అభివృద్దే ముఖ్యం...



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** మైసంపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగ సోమిరెడ్డి నరేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం చేయగా గ్రామ యువత ప్రతి ఓటర్ కూడా పుట్ బాల్ కు ఓటు వేస్తామని హామీ ఇచ్చారు. నరేష్ రెడ్డి అంటే సేవ చేసే వ్యక్తిగా తెలుసు ఆయన లాభాలు ఆశించడు పదవి ఉన్నా లేకున్నా ఊరు కోసం ఎంతో చేశారని బతుకమ్మ పండుగప్పుడు గానీ గ్రామాలలో ఉత్సవాలు అప్పుడు గాని మా గ్రామాన్ని పండుగ వాతావరణం కల్పించిన మా గ్రామ యువకులు నరేష్ రెడ్డి గ్రామ సర్పంచ్ గా ఉంటే మా గ్రామం ఎంతో బాగుపడుతుందని గ్రామ ఓటర్లు, యువత పేర్కొన్నారు. పార్టీలను చూసి విరక్తి చెందినము ఈసారి నరేష్ రెడ్డికే మా ఓటు అంటున్నారు గ్రామ యువత ఈ సందర్భంగా నరేష్ రెడ్డీ మాట్లాడుతూ గ్రామం మరింత అభివృద్ధి కావాలంటే యువత ఓటరు మేల్కొని నన్ను గెలిపిస్తారని ఆశిస్తున్నాను అన్నారు. మీ ఓటే నా విజయం అని చెప్పారు. గతంలో పాఠశాల పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం గ్రామం లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో నా పాత్ర మీ అందరికీ తెలిసిందే గ్రామంలో అందరి కష్టసుఖాల్లో అపద సంపద సమయాల్లో అందుబాటులో అండగా ఉంటు ఎల్లప్పుడూ గ్రామాభివృద్ధే నా లక్ష్యం గ్రామ ప్రజలకు సేవ చెసే అవకాశం అందించి మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని గ్రామ ప్రజలను యువతను అందరినీ కోరుకుంటున్నాను తెలిపారు.

అక్షిత
శనివారం | 13| డిసెంబర్ | 2025

## మారబోయిన సత్యనారాయణ వర్ధంతి ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు..





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** శేరిలింగంపల్లి లోని మసీద్ బండ గ్రామం నాటి ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఆయుపట్టు గా గుర్తింపు పొందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కీర్తిశేషులు సత్యనారాయణ పరమపదించి నేటి 26 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారి వర్ధంతి రోజు తనయులు, కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. రాజకీయాల్లో వారి ఆశయ సాధనకు ద్వితీయ కుమారుడు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ క్రియాశీల రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలు విదితమే. వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సోదరుడు శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎం. భిక్షపతి యాదవ్ తో పాటు వివిధ రంగాలలోని పలువురు ప్రముఖులు హాజరై నివాళులు ఘనంగా అర్పించారు. అనంతరం స్కూలు విద్యార్థులకు, జి హెచ్ ఎం సి కార్మికులకు , ప్రజలకీ ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మీడియా తో ప్రత్యేకంగా మాట్లాడుతూ సత్యనారాయణ సేవా సమితి పేరున తాను చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను వివరించారు. సత్యనారాయణ భౌతికంగా మనకు దూరమైన ప్రజలలో సత్తన్నగా కుమారుడిగా ఆయన ఆశయ సాధనకు అంకిత భావం తో కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు మూడు జాతీయ పురస్కారాలు

**పురస్కారాలు అందుకున్న పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య**

**సర్వత్రా అభినందనల వెల్లువ**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం స్మార్ట్ కిడ్జ పాఠశాల కు మూడు జాతీయ పురస్కారాలు లభించాయి. హైదరాబాద్ హైటెక్స్ లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ శుక్రవారం నిర్వహించిన ఆరవ జాతీయ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రిసోర్సెస్ టెక్ ఎక్స్పో -2025 పురస్కారాల ప్రధానోత్సవాల కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మూడు జాతీయ పురస్కారాలను అందుకున్నారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు స్కూల్ ఎక్సలెన్సీ పురస్కారం ట్రయిల్ బ్లేజర్ పురస్కారం పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య కు బెస్ట్ ఎడ్యుకేషన్ నిస్ట్ పురస్కారం లభించాయి.ప్రముఖ బాలీవుడ్ నటుడు వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆశిష్ విద్యార్థి చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మూడు జాతీయ పురస్కారాలను అందుకున్నారు. 13 ఏళ్లుగా పాఠశాల విద్యార్థులను ఆటపాటలతో సృజనాత్మకతతో తీర్చిదిద్దుతున్నందుకు గాను పాఠశాలలో విద్యార్థులకు పలు విద్యా వనరులతో విద్యా బోధన అందిస్తున్నందుకు గాను చిన్నారుల విద్య పట్ల అంకితభావంతో కృషి చేస్తున్నందుకు గాను ఈ జాతీయ పురస్కారాలు లభించాయి. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పురస్కారంతోపాటు కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య కు ఉత్తమ విద్యాసంస్థ నిర్వాకునిగా పురస్కారం అందుకున్నందుకు పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాఠశాల తల్లిదండ్రులు పలు విద్యాసంస్థల కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు.

# 2వ విడత పంచాయతీకి రెడీ

**14న పోలింగ్‌కు సర్వం సిద్ధం**

**2418 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న మండలాలకు సంబంధించి సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి సమక్షంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించడం జరిగింది.

ఈ నెల 14న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్,



త్రిపురారం, వేములపల్లి మండలాల్లోని 2418 పోలింగ్ కేంద్రాలలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే పైన పేర్కొన్న 10 మండలాలలో ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు గాను 2898 మంది ప్రిసైడింగ్ అధికారులు ,3334 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులు అవసరం కాగా, ఇందుకు సంబంధించి ఆయా మండలాల వారిగా 2418 బృందాలను ఏర్పాటు చేస్తూ ర్యాండమైజేషన్ ను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తోపాటు, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు ,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఈడీఎం దుర్గారావు,ఎన్ ఐ సి అధికారి ప్రేమ్ తదితరులు ఉన్నారు.అబ్జర్వర్ నోడల్ ఆఫీసర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ ,ఇతర అధికారులు ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఆశీర్వదించి ఓటేయండి

**గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా**

**సర్పంచ్ అభ్యర్థి వేమూరి సురేష్**





**కోదాడ అక్షిత ప్రతినిధి:** కూటమి అభ్యర్థిగా కట్ట కొమ్ముగూడెం నుంచి సర్పంచిగా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి వేమూరి సురేష్ అన్నారు శుక్రవారం గ్రామములో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండలం కట్ట కొమ్ముగూడెం (రామాపురం) గ్రామపంచాయతీఎన్నికల్లో కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల గుర్తు కత్తెర పై గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు తన గుర్తు కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ప్రార్థించారు ఈ కార్యక్రమంలో జనపనేని కృష్ణారావు, అయినాల ఉపేందర్, ఎస్కే పాషామియా, తిపిరి శెట్టి బసవయ్య, అలసగాని బ్రహ్మం వేమూరి రామారావు, వేముల వెంకయ్య పుల్లూరి అచ్చయ్య కటికోల వెంకన్న వేమూరి నాగేశ్వరరావు, పుల్లూరి శ్రీనివాస్ రావు, మట్టయ్య గ్రామ పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి: పూజల హరికృష్ణ....



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:** మండలంలోని నర్మెట, మైసంపల్లి గ్రామలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిలుమాత్ మోతకాని పోషవ్వ కనుకయ్య ముస్త్యాల యాదగిరిలకు మద్దతుగా గ్రామాల్లో ప్రచారం ఇంటింటి ప్రచారం లో సిద్దిపేట నియోజిక ఇంచార్జి పూజాల హరికృష్ణ గడపగడపకు వెళ్తూ బ్యాలెట్ నమూనాను బ్యాటు గుర్తును చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే పల్లె ప్రగతి సాధ్యమవుతుందని గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు మరింత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామని కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చున్నారు. నంగునూర్ మండలం అన్ని గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని హరికృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసే అభ్యర్థి మోతకాని పొచవ్వ కనకయ్య, ముస్త్యల యాదగిరి పార్టీ సీనియర్ నాయకులు

బొమ్మల యాదగిరి, నాయిని నరసింహారెడ్డి. పూజల గోపికృష్ణ.మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొమ్మూరి రాజిరెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్




**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** జిల్లాల్లో అకస్మాత్తుగా వచ్చే విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొని ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ద్వారా ఇచ్చే శిక్షణ, సూచనలు సలహాలు అమలు చేస్తామని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్ అన్నారు. శుక్రవారం ఉదయం ఆకస్మికంగా వచ్చే విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో న్యూఢిల్లీ నుండి జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ తో పాటు జిల్లా లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు. అకస్మాత్తుగా వచ్చే విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఎలాంటి వ్యవస్థ ఉండాలి, ముందస్తు ఏర్పాట్లు బాధ్యతలు ఏవిధంగా ఉండాలి అనే విషయాల పై జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ నుండి రిటైర్డు మేజర్ జనరల్ సుధీర్ భాల్ అవగాహన కల్పించారు.

తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అకస్మాత్తుగా భారీ వరదలు, భూమి కొట్టుకోవడం, పరిశ్రమలు, భారీ భవంతుల్లో ఆకస్మికంగా ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడం వంటి ముప్పు ఉండే ప్రాంతాలు ఉన్నాయని, ఎలాంటి విపత్తు వచ్చిన అత్యల్పంగా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగే విధంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, యంత్రాంగంలో అధికారుల బాధ్యత ఏ విధంగా ఉండాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ, ఎన్.డిఆర్.ఎఫ్. , ఎస్. డి.ఆర్.ఎఫ్, ఆర్మీ, పోలీస్, ఫైర్ అధికారులతో డిసెంబర్ 17 నుండి 22 వరకు హైదరాబాద్ లో వర్క్ షాప్ నిర్వహించి మాక్ వ్యాయామం చేయనున్నట్లు తెలియజేశారు. ఈ మాక్ ఎక్సర్సైజ్ లో అధికారుల బాధ్యత, వారు నిర్వహించాల్సిన బాధ్యతల పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ మధ్య కాలంలో తరచుగా భారీ వర్షాలు, వరదలు రావడం, భూమి కొట్టుకోవడం, భూకంపాలు, సునామీలు వస్తున్నాయని, ఇలాంటి విపత్తులు ఆకస్మికంగా వచ్చినప్పుడు ప్రాణనష్టం జరుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత యంత్రాంగం పై ఉంటుందన్నారు. ఇందుకు మౌలిక సౌకర్యాలు ముందుగానే సిద్ధంగా ఉంచుకోవడం, అధికారులకు వారి బాధ్యతల పై స్పష్టమైన అవగాహన ఉండటం చాలా అవసరం అన్నారు. అందుకే సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో మాక్ డ్రిల్ నిర్వచాలనుకున్నట్లు తెలియజేశారు. రాష్ట్రం నుండి పోలీస్, ఫైర్, ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్, రెవెన్యూ ఇతర శాఖల ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# రాజీతో సమస్యను పరిష్కరించుకోండి: సిపి




**వరంగల్, అక్షిత బ్యూరో :** డిసెంబర్ 21 ఆదివారం జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ జాతీయ మెగా లోక్ ఆదాలత్ సంబందించి వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన వాల్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం విడుదల చేశారు

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 21, ఆదివారం రోజున జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు,కుటుంబపరమైన కేసులు,వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు,బ్యాంకు రికవరీ,విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం వరంగల్ ఏ. ఎస్పీ శుభం, ఏసీపీ డేవిడ్ రాజు, ఇన్స్పెక్టర్లు రమేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

# మీ సేవకుడిని... దుబ్బుడు రాజిరెడ్డి



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** నాగరాజ్ పల్లి సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బుడు రాజిరెడ్డికి భారీ మెజార్టీ ఇస్తానని గ్రామ ప్రజలు భరోసా ఇచ్చారు. నాగరాజ్పల్లె గ్రామంలో జనరల్ రాక చాలా సంవత్సరాలయింది ఈసారైనా జనరల్ వచ్చినందుకు రాజిరెడ్డికి భారీ మెజార్టీ ఇస్తామని గ్రామ ఓటర్లు పెద్ద ఎత్తున ఉంగరం గుర్తుకు మా ఓటు అని చెప్పారు. ఈ సందర్భంగా దుబ్బుడు రాజిరెడ్డి మాట్లాడుతూ నాగరాజ్ పల్లి గ్రామంలో సర్పంచ్ జనరల్ రాక చాలా సంవత్సరాలు అవుతుంది వచ్చినా ఈ అవకాశ గ్రామ ప్రజల హెూటల్ ఆశీస్సులతో సర్పంచ్ గా మీ సేవకుడిగా నేను నిలబడ్డాను ఉంగరం పైన ఓటు వేసి మన నాగరాజ్ పల్లి గ్రామ సమస్యలను తెచ్చుకుందాం ప్రతి ఒక్కరు కూడా ఉంగరానికి ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాకాల కల్పన బాబు, వార్డ్ మెంబర్స్ మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచ్లు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 13వ త్రినగర క్రిస్మస్ వేడుకలు





**కాజీపేట్, అక్షిత న్యూస్ :** ఈ సంవత్సరం 13వ త్రినగర ఐక్య మెగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా దిగ్విజయంగా జరుపుకోవడం జరుగుతుంది అని సంఘము కన్వీనర్ జోసప్ తాటికొండ తెలిపారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ ఈ సంఘము ముఖ్య ఉద్దేశం సంఘాలకు అతీతంగా అందరు క్రైస్తవులు ఒక చోట చేరి ఈ లోకానికి పాపుల రక్షణార్ధమై జన్మించిన బాలయేసును ఆరాదిచుట,దేవుని స్తుతి%శీ%చి, కృతజ్ఞతలు తెలుపుతు క్రీస్తు జయంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ పండుగను పురస్కరించుకొని పాటల పోటీలు, కోరియోగ్రఫీ, క్విజ్, షార్ట్ స్పీచ్ పోటీలు 14 వ తేదీన పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించడం విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుంది అని ప్రెస్ మీట్ లో తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షకు కట్టిదిటమైన బందోబస్తు

## జిల్లా ఎస్పీసునిత రెడ్డి



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లాలో శనివారం జరగనున్న జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష %–%2026 కోసం వనపర్తి జిల్లాలో 5 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1340 మంది విద్యార్థులు హాజరుకానున్నారని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు. ఈ పరీక్షలు ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్షలు నిర్వహి స్తారని ప్రశాంతంగా జరిగేలా సంబందిత పోలీసు అధికారులకు భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

# బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది దృఢమైన ఆత్మవిశ్వాసమే

వరంగల్ షీ టీం ఇన్స్పెక్టర్ సుజాత



**వరంగల్, అక్షిత బ్యూరో:** బాలికలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని చదువుకు పేదరికం అనేది సమస్య కాదని చదవాలని సంకల్పం ఉంటే ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని ప్రభుత్వ విద్య మైనారిటీ రెసిడెన్షియల్ కస్తూరిబావిద్యాలయాలు సింగిజ సంక్షేమ గురుకుల పాఠశాలలు అనేకం పనిచేస్తున్నాయని విద్యార్థి దశలో దృఢమైన బాటలు వేసుకుంటే జీవితం చక్కటి మార్గం వైపు పయనిస్తుందని వరంగల్ షీ టీం ఇన్స్పెక్టర్ సుజాత అన్నారు.

నగరంలోని దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికల రక్షణ, మానవ అక్రమ రవాణా అనే అంశం పైన ఉన్నత విద్యలో ఉన్న బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీర సాయి ప్రసాద్ అధ్యక్షతన బాలికల రక్షణ మానవ అక్రమ రవాణాపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా వరంగల్ షీ టీం ఇన్స్పెక్టర్ సుజాత హాజరయ్యారు.

ఈ సందర్భంగా బాలికలు సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అవసరమైన లింకులను టచ్ చేయరాదని అలాగే వేధింపులకు గురైతే ముందుగా తల్లిదండ్రులకు చెప్పాలని లేదా టీచర్లకు చెప్పాలని అక్కడ సమస్య పరిష్కారం కాదు అనుకుంటే షీ టీంకు లేదా డయల్ 100 కు సమాచారం అందించి న్యాయం పొందవచ్చునని అన్నారు. చదువులకు పేదరికం అడ్డు రాదని ప్రభుత్వం విద్యా అవకాశాలు అనేకం తీసుకువచ్చిందని మైనారిటీ కస్తూర్బా సోషల్ వెల్ఫేర్ వంటి విద్యాలయాల్లో ఆర్థిక ఇబ్బందులు ఉన్న చదువుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని బాలబాలికల బంగారు భవిష్యత్తు అభివృద్ధి చెందాలంటే అందరూ చదువుకోవాలని అన్నారు. మైనర్లు బండి నడప రాదని అలా చేసినట్లయితే వారి తల్లిదండ్రుల మీద కేసులు బుక్ అవుతాయని వారు జైలు జీవితం గడపాల్సొస్తున్నాయనీ ఈ సందర్భంగా సూచించారు. సామాజిక వేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ బాలికలకు సమస్యలు ఒప్పందం అయితే వెంటనే పోలీస్ సహకారం తీసుకోవాలని బ్యాడ్ టచ్ గుడ్ టచ్ గుర్తెరిగి జాగ్రత్తగా వ్యవహరించాలని చిన్నతనంలో చెడు వ్యసనాలకు గురికాకుండా కష్టాలు ఎదురైన ఉన్నత విద్యను అభ్యసించి స్వశక్తులుగా ఎరిగి జీవితం విలువను తెలిసాక నిర్ణయాలు తీసుకోవాలని చిన్నతనంలో తీసుకునే నిర్ణయాలు జీవితంపై చెడు ప్రభావం చూపిస్తాయని అన్నారు.




కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కన్నెబోయిన నిశాంత్, ఉపాధ్యాతిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తీర్చాలి

రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్

నూతన సర్పంచులను మంత్రి క్యాంపు కార్యాలయంలో సన్మానించిన మంత్రి పొన్నం



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి:** హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భీమదేవరపల్లి ఎల్కతుర్తి మండలాల నూతన సర్పంచులను ఉపసర్పంచ్ లను వార్డు సభ్యులను స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు సర్పంచులుగా గెలిపించిన గ్రామాలు అభివృద్ధికి ఐక్యంగా పనిచేయాలని సూచించారు గ్రామాల అభివృద్ధికి అండగా ప్రభుత్వం ఉంటుందని గ్రామాల్లో సమస్యలను పరిష్కరించడానికి తన వంతు సహకారాన్ని సర్పంచులకు అందిస్తారని మంత్రి మీడియా సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ గ్రామ పంచాయతీ మొదటి దశ ఎన్నికల్లో ఎక్కువ శాతం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం అభినందనీయమని మంత్రి అన్నారు ప్రజా సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకువచ్చి పరిష్కారం చేసుకోవాలని సూచించారు అదేవిధంగా మన నియోజకవర్గం రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శ నియోజకవర్గంగా తీర్చే దిందుకు గ్రామస్థాయి నుంచి సర్పంచులు పనిచేయవలసిన అవసరం ఉందని మంత్రి అన్నారు హుస్నాబాద్ నియోజకవర్గంలో 173 గ్రామపంచాయతీలకు 16 ఏకగ్రీవం అయినాయని అన్నారు మీ అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మరింత ముందుకు అభివృద్ధి జరుగుతుందని మంత్రి మీడియా సమావేశంలో వెల్లడించారు.

## గుడిపాడులో పందులు దోమలు స్వైర విహారం,రోగాలతో ప్రజలకు నరకయాతన





**సత్తుపల్లి ,అక్షిత న్యూస్:** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల ఒకటో వార్డు గుడిపాడు శివారులో ఒకపక్క మిషన్ భగీరథ పైపులు లీకై ఇళ్ల మధ్యలో నీళ్లు చెరువును తలపిస్తూ ఉంటే మరోపక్క చెత్త చెదారంతో పందులు దోమలు స్వైర విహారం చేస్తుండడంతో కాలనీవాసులు అనారోగ్యంపాలు అవుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఆ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న దాఖలాలు లేవని మిషన్ భగీరథ పైపు లీకై కొన్ని నెలల పాటు ఇదే పరిస్థితి ఏర్పడి ఉందని ఆ పైపు లైన్ లీకేజీ రిపేర్ చేయడంలో అధికారులు పట్టించుకోవడంలేదని ఈ ప్రాంతమంతా బురదమయంతో పందులు దోమలసంచారంతో గుడిపాడు వాసులు జ్వరాలతో అల్లాడుతున్నారని కాలనీవాసులు నరకయాతన పడుతున్నామని చెబుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీని, మరియు పందులు దోమలను కట్టడిని చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో యూనివర్సల్ హెల్త్ డే

మునిపంపుల, రామన్నపేట ఆసుపత్రులలో నిర్వహణ

హాజరైన ప్యానల్ అడ్వకేట్లు, డాక్టర్లు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో యూనివర్సల్ హెల్త్ డే కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా ఆదేశాలనుసారం, మండల న్యాయ సేవ అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో మండల పరిధిలోనీ మునిపంపులలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశ్విన్ కుమార్, డాక్టర్ కల్యాణి ల సమక్షంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కోక సబిత లు కలిసి యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే – 2025 సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అనంతరం అక్కడ న్యాయ సేవా అధికార సంస్థ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు డాక్టర్ దేవేందర్, డాక్టర్ మాధవ చారి ల సమక్షంలో ప్యానల్ లాయర్ మామిడి వెంకట్ రెడ్డి, గడ్డం నర్సింహ, వాలంటీర్ లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కోక సబిత లు హాజరై కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా న్యాయ సేవల అధికార సంస్థ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి, ఆరోగ్య శాఖ అధికారుల సమన్వయంతో ప్రజలకు చట్టపరమైన, ముఖ్యంగా మాతాశిశు ఆరోగ్యం, అత్యవసర సేవలు మరియు ఉచిత చికిత్స అందుబాటులో ఉన్న వ్యాధులకు సంబంధించిన హక్కులను తెలియజేసి, జాతీయ ఆరోగ్య పథకాల కింద ఉచిత చికిత్స గురించి తెలిపి న్యాయ సేవా అధికార సంస్థ పనులు, ఉపయోగం, వినియోగంలో తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు రెండు ఆసుపత్రులలో గల డాక్టర్లు, వైద్య సిబ్బంది, సిస్టర్స్, స్టాఫ్ నర్స్, శానిటేషన్ సిబ్బంది, వివిధ విభాగాల నుండి సిబ్బంది, ఓపి కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలు, జనరల్ వార్డులో ఉన్న పేషెట్లు, తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల్లో 'గులాబీ' గుబాళింపు

**మిర్యాలగూడ నియోజకవర్గంలో ఫుల్ జోష్ లో బీఆర్ఎస్**

**కొనసాగుతున్న చేరికలు, గులాబీ గూటికి చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు**

**భాస్కర్ రావు వ్యూహాలకు ఖంగుతిన్న అధికార పార్టీ నేతలు**

**గ్రామాల్లో ఇప్పటికే బలహీనమైన కాంగ్రెస్ క్యాడర్**

**కేసీఆర్ హయాంలోని అభివృద్ధి, సంక్షేమానికే జై కొడుతున్న పల్లెలు**

**బీఆర్ఎస్ తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి**

**నల్లమోతు భాస్కర్ రావు**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాకులు ఒక్కొక్కటిగా తగులుతున్నాయి. మిర్యాలగూడ నియోజకవర్గంలో గులాబీ పార్టీ గుబాళింపు కొనసాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గతంలో బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతున్నారు. దీనితో పాటు కాంగ్రెస్ సహా ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని గ్రామాల్లోని కాంగ్రెస్ క్యాడర్ ఇప్పటికే క్రమక్రమంగా బలహీనపడుతోంది. ఒకవైపు అధికార పార్టీ పట్ల రోజురోజుకూ ప్రజల్లో అసంతృప్తి ఛాయలు పెరిగిపోతుండగా మరోవైపు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో సైతం తీవ్ర అసహనం నెలకొంటున్నది. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు ముదిరిపోయాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కార్యకర్తలు ఒక్కొక్కరూ కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. గత కొంతకాలంగా గ్రామాల్లో, పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీకి విపరీతమైన క్రేజ్ పెరిగింది. మార్పు కోసం కాంగ్రెస్ కు ఓటేసిన ఓటర్లలలో రోజురోజుకూ చైతన్యం వస్తోంది. రేవంత్ సర్కార్ ను గద్దె దించేందుకు ఏకతాటిపై సన్నద్ధమవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది. ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపర్చిన హామీలను నెరవేర్చడంలో రేవంత్ సర్కార్ ఘోరంగా విఫలమైందనే విమర్శలు గుప్పుమంటున్నాయి. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నేతృత్వంలో పదేండ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. రైతన్నను రాజును చేసేందుకు కేసీఆర్ సర్కార్ ప్రవేశపెట్టిన రైతు బంధు, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలు యావత్ దేశానికే దిక్సూచిగా మారాయి. రేవంత్ సర్కార్ పాలనలో అన్నదాతలు యూరియా కోసం క్యూ లైన్లలో నిల్చోవాల్సిన దుస్థితి నెలకొంది. మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలోని రైతు కుటుంబాలన్నీ స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించుకుంటామని ముక్త కంఠంతో భరోసా కల్పిస్తున్నాయి. గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అవుతున్నది. అపర చాణక్యుడు, రాజకీయ దురంధరుడు నల్లమోతు భాస్కర్ రావు వ్యూహారచనలను అర్థం చేసుకోలేక కాంగ్రెస్ క్యాడర్ దీర్ఘాలోచనలో పడింది. స్థానిక సమరంలో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయఢంకా మోగించి గ్రామగ్రామాన గులాబీ జెండాలు ఎగరవేసేందుకు సమాయత్తం అవుతున్నారు.

బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు గ్రామాల్లోని ఓటర్లంతా పునర్ ఆకర్షితులవుతున్నారు. కేసీఆర్ హయాంకే మళ్ళీ జై కొట్టేందుకు ఓటర్లు సిద్ధమయ్యారని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేయాలని, బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి గ్రామాల్లో చైతన్యం కల్పించాలని భాస్కర్ రావు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని కాల్వపల్లి తండా , జంకు తండా, దొండవారిగూడెం, వెంకటాద్రిపాలెం, ఉట్లపల్లి, రాళ్లవాగుతండా గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరఫున నల్లమోతు భాస్కర్ రావు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాశం నరసింహారెడ్డి, అలకాని రమణ, బారెడ్డి అశోక్ రెడ్డి, మాలవత్ రవీందర్ నాయక్, జెట్టి లింగయ్య, ధరావత్ బిక్ష నాయక్, సూర్య నాయక్, నరేష్, చిన్నం రమేష్ బాబు, ఆకుమర్తి వెంకన్న, జట్టి లింగయ్య, చెన్నబోయిన వీరయ్య, తలకొప్పుల సైదులు, పున్నా నాయక్, రవి నాయక్, పొట్ల వెంకటేశ్వరరావు, అంజయ్య, యాదగిరి, తలకోల అశోక్ రెడ్డి, మాతంగి రవి, నాగమణి, బచ్చలపురి శ్రీను, మాతంగి అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## శాంతియుత ఎన్నికలకు పోలీసుల ప్రత్యేక సూచనలు

**స్థానిక ఎస్సై మహేష్**

**నారాయణఖేడ్,అక్షిత ప్రతినిధి:** నారాయణఖేడ్ నియోజకవర్గంలో సిర్గాపూర్ మండలం పరిధిలో పోచాపూర్ గ్రామంలో పంచాయతి ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను కచ్చితంగా పాటించాలని ఎస్సై మహేష్ ప్రజలకు, అభ్యర్థులకు సూచించారు. వ్యక్తిగత విమర్శలు, కుల%-%మత వివక్ష



వ్యాఖ్యలు చేయరాదని హెచ్చరించారు. గ్రామంలోని కిరాణా దుకాణాల్లో మద్యం అమ్మకాలు పూర్తిగా నిషేధించబడినట్లు తెలిపారు. నియమాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## ఆరోగ్య పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వి. రజని**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** యూనివర్సల్ హెల్త్ కవరేజ్ దినోత్సవ%శీ% సందర్భంగా జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తి జిల్లా నర్సింగాపల్లి లోని మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్లో ఆరోగ్య పథకాల మరియు ఆరోగ్య సూత్రాల పైన అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య పథకాల పైన అవగాహన కలిగి ఉండి వాటిని వినియోగించుకొని ఉచిత మరియు నాణ్యమైన వైద్య సేవలు పొందవచ్చు అని తెలిపినారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ జావిద్ మరియు డాక్టర్ మంజులతా శ్రీ ప్రజలకి పలు వైద్య సేవల గురించి మరియు ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, మాతా శిశు సంరక్షణ మరియు ప్రధాన మంత్రి స్వస్థ్య సురక్ష యోజన గురించి అవగాహన కల్పించారు. మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ హెల్ప్ డెస్క్ ఆసుపత్రి సుపరిండెంట్ సహకారంతో ఏర్పాటు చేసి, ప్రజలకి పలు వైద్య పథకాల పైన అవగాహన మరియు రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య మరియు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు, పారా లీగల్ వాలంటీర్లు అనిల్, ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

## వేతనాల కోసం వినతి 18 నుంచి నిరవధిక సమ్మె:ఏ ఐ టి యు సి....



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** కల్లూరు నూతన మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్మికులు వేతనాలు అందకగతఆరునెలలుగా ఇబ్బందులు పడుతున్నామని ఈ నెల 18వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తహసిల్దార్ పులి సాంబశివుడుకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పాటు నుంచి కార్మికులు వేతనాలు అందక అప్పులపాలై అష్ట కష్టాల పాలవుతూ పలు ఇబ్బందులు పడుతున్నారని కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం స్పందించి వారికి వెంటనే వేతనాలు అందించాలని ఆరు నెలల నుంచి పస్తులతో జీవితాలు జీవిస్తున్నారని తాహసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు దామాల దయాకర్ రావు మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఊడల కృష్ణ, కార్యదర్శి వజుర్ మియా, నాయకులు జినుగు మణిరాజు, చింతపల్లి శ్రీను, ప్రకాష్, మోదుగు సీతమ్మ, యశోద మున్సిపాలిటీ కార్మికులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక
శనివారం । 13। డిసెంబర్ । 2025

# పంచాయతీల్లో గులాబీ సత్తా చాటాలి

### బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లితండా, జంకుతండా, దొండవారిగూడెం, వెంకటాద్రిపాలెం, ఉట్లపల్లి గ్రామాలతో పాటు దామరచర్ల మండలంలో గల రాళ్లవాగుతండా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరఫున మాజీ ఎమ్మెల్యే



నల్లమోతు భాస్కర్ రావు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అభ్యర్థులు వరసగా.. కాల్వపల్లి తండా – బాదావత్ వనిత ప్రతాప్, జంకు తండా – ధనావత్ పోలి, రాళ్ళవాగు తండాబి ధీరావత్ రవి నాయక్, వెంకటాద్రిపాలెం – ఆకుమర్తి నాగమణి వెంకన్న, ఉట్లపల్లి – కొనకంచి శేఖర్ రావు, దొండవారిగూడెం – అలకాని రమణ ప్రచార కార్యక్రమంలో ఆకుమర్తి వెంకన్న, పాశం నరసింహారెడ్డి, అలకాని రమణ, బారెడ్డి అశోక్ రెడ్డి, మాలవత్ రవీందర్ నాయక్, జెట్టి లింగయ్య, ధరావత్ బిక్ష నాయక్, సూర్య నాయక్, నరేష్, చిన్నం రమేష్ బాబు, జట్టి లింగయ్య, చెన్నబోయిన వీరయ్య, తలకొప్పుల సైదులు, పున్నానాయక్, రవి నాయక్, పొట్ల వెంకటేశ్వరరావు, అంజయ్య, యాదగిరి, తలకోల అశోక్ రెడ్డి, మాతంగి రవి, నాగమణి, బచ్చలపురి శ్రీను, మాతంగి అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులున్నారు.

## ఆశీర్వదించి ఓటు వేయండి

### గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

### గుడిబండ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### సర్పంచి అభ్యర్థి మందుల నాగయ్య





**కోదాడ అక్షిత ప్రతినిధి:** సర్పంచ్ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదిస్తే గుడిబండ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని సర్పంచ్ అభ్యర్థి మందుల నాగయ్య అన్నారు శుక్రవారం రేంచి గుర్తు పై ఓటు వేసి మందుల నాగయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గుడి బండలో భారీ ర్యాలీతో ముమ్మర ప్రచారం నిర్వహించారు గ్రామంలో అందరికీ అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ అందరి మన్ననలు పొందుతున్నారని అన్నారు ప్రచార ర్యాలీలో నాతో కలిసి సహకరిస్తున్న గుడిబండ ప్రజలకు చిన్నలకు పెద్దలకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ప్రధాన సమస్యలను ఎజెండాగా తీసుకొని గ్రామ పెద్దలతో చర్చించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతానని అన్నారు. ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలతో పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో యువత, గ్రామ పెద్దలు, ప్రజలలో మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమ్మాటి వరప్రసాద్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే రఫీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇర్ల నరసింహారెడ్డి, జై నరసింహారెడ్డి, ఓ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచి యరగాని లక్ష్మయ్య, నాగరాజు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## గుడిబండ గ్రామ సర్పంచ్‌గా ఆశీర్వదించండి

### గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

### సర్పంచ్ అభ్యర్థి పులి వెంకటేశ్వర్లు





**కోదాడ అక్షిత ప్రతినిధి:** గుడిబండ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోసర్పంచ్ గా నన్ను అత్యధిక మెజార్టీ తో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పులి వెంకటేశ్వర్లు ఓటర్లను చేతులు జోడించి అభ్యర్థించారు శుక్రవారం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో నాకు కేటాయించిన లేడీ పర్స్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేయాలని కోరారు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో నిధులు మంజూరు చేయించి గ్రామంలోని ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు పోలీస్ డిపార్ట్మెంట్లో ఉన్నత ఉద్యోగాన్ని వదిలిపెట్టి మొట్టమొదటి సారిగా మీ ముందుకు సర్పంచ్ అభ్యర్థిగా వస్తున్న ఒక్కసారి గ్రామానికి సేవ చేసే అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాని తెలిపారు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన 12 వార్డులలో సభ్యులను గెలిపించాలని అయన కోరారు . ఈ కార్యక్రమంలో కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూమాటి నాగిరెడ్డి, కుక్కడపు నాగరాజు, కూరుగుంట్ల శ్రీనివాసరెడ్డి ఎన్ ప్రసాద్ రెడ్డి బిక్షం గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## కూకట్ పల్లి ట్రాఫిక్ సిఐగా తిమ్మప్ప



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:** కూకట్ పల్లి నూతన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా జి. తిమ్మప్ప బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ముత్తు యాదవ్ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు బదిలయ్యారు. ఆయన స్థానంలో ఆల్వాల్ పోలీస్ స్టేషన్లో డిఐగా విధులు నిర్వహిస్తున్న తిమ్మప్ప కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తిమ్మప్ప మాట్లాడుతూ. పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తా అని తెలిపారు.

## ఘనంగా ఆర్ సి పురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్ జన్మదిన వేడుకలు..

### శుభాకాంక్షలు తెలియజేసిన బి సి ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచంద్ర యాదవ్..



**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి:** రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్ జన్మదినాన్ని స్వగృహంలో వేడుకలు జరుపుకోవడం అందులో నాగేష్ యాదవ్ బంధుమిత్రులు పెద్దలు అందరూ కలవడం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యకర్తలు డివిజన్లోని ప్రజలందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్. జన్మదిన వేడుకలో పాల్గొని పుష్పా నాగేష్ యాదవ్ కార్పొరేటర్ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా జీవించి ప్రజా సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలని తెలియజేయడం జరిగింది. ఆర్ సి పురం అభివృద్ధి చేసిన సేవలను కొనియాడుతూ పుష్ప నాగేష్ యాదవ్ కి జన్మ శుభాకాంక్షలు తెలియజేసిన వారి లో బిసి ఐక్యవేదిక యువత అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్, పాములేటి యాదవ్, గోకుల్ శివకుమార్, విజయలక్ష్మి యాదవ్, ఆర్ సి పురం యాదవ్ సంగం అధ్యక్షుడు రాగం రమేష్ యాదవ్, మల్లేష్ కురుమ, కృష్ణ, అశోక్, ఆర్గనైజర్ సెక్రెటరీ హరికృష్ణ చారి కూర్మ సంఘం యాదవ సంఘం , బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకల్లో పాల్గొని సంతోషం ను వ్యక్తపరిచారు.

## సర్పంచ్‌ను సత్కరించిన రజక సంఘం

### ప్రజ్ఞాపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**గజ్వేల్ అక్షిత ప్రతినిధి:** జగదేవపూర్ మండల్, అలిరాజ్పేట గ్రామరజక ముద్దుబిడ్డ రాచమల్ల ఎల్లేష్ భారీ మెజార్టీతో సర్పంచిగా గెలుపొందిన సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రజ్ఞాపురం రజక సంఘం అధ్యక్షుడు మెతుకు నరసింహులు, డ్రైవర్ రాములు ఆర్ బీ ఎల్ రాములు, సాయిబాబా, బాలయ్య,చిట్టాపూర్ రాజు, దశరథం, చంద్రం, ఉపేందర్, యాదగిరి, తిరుపతి తదితరులు పాల్గొనడం జరిగింది.